# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఉన్న మోడర్న్ కోచ్ ఫ్యాక్టరీలో తయారైన 90 రైలు బోగీలను మొజాంబిక్ దేశానికి ఎగుమతి చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్ణయించింది.

బి) ఈ బోగీలను 'భారత్‌లో తయారీ' కార్యక్రమం కింద రూపొందించారు. వీటిలో ఏసీ - మొదటి, రెండు, మూడు తరగతుల బోగీలతోపాటుగా సాధారణ, వంటశాల బోగీలు కూడా ఉన్నాయి.

సి) ఈ బోగీలు కేప్‌గేజ్‌కు అనుగుణంగా తయారయ్యాయి. బ్రాడ్‌గేజ్, మీటర్‌గేజ్‌కు మధ్యలో కేప్‌గేజ్ ఉంటుంది.

డి) భారత్‌లో తయారైన బోగీలు విదేశాలకు ఎగుమతి కావడం ఇదే తొలిసారి.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**2.** క్యాన్సర్ రోగులు వాడే 390 బ్రాండ్లకు చెందిన నాన్ షెడ్యూల్డ్ ఔషధాల ధరలను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎంత శాతం మేర తగ్గించింది?

1) 57% 2) 67% 3) 77% 4) 87%

**3.** కేంద్ర ప్రభుత్వం 2018, ఏప్రిల్ 1న ప్రారంభించిన 'నిక్షయ్ - పోషణ్ యోజన' కింద క్షయ పేషంట్లకు నెలకు ఎంత మొత్తం చొప్పున పోషకాహార మద్దతును అందిస్తారు?

1) రూ. 500 2) రూ. 1000 3) రూ. 1500 4) రూ. 2000

**4.** ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో ఛైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీ సమాజ సేవ కోసం విప్రోలోని తన వాటాల్లో 34 శాతం ఈక్విటీ షేర్లను తన దాతృత్వ ఫౌండేషన్‌కు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. వీటి మార్కెట్ విలువ ఎంత?

1) రూ. 32,700 కోట్లు 2) రూ. 42,700 కోట్లు

3) రూ. 52,700 కోట్లు 4) రూ. 62,700 కోట్లు

**5.** పోలింగ్‌కు ఎన్ని గంటల ముందు ఎన్నికల మేనిఫెస్టోను రాజకీయ పార్టీలు విడుదల చేయకూడదని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది?

1) 12 గంటలు 2) 24 గంటలు 3) 48 గంటలు 4) 72 గంటలు

**6.** ఇటీవల మరణించిన మనోహర్ పారికర్‌కు సంబంధించి తప్పుగా ఉన్న వ్యాఖ్య ఏది?

ఎ) గోవా ముఖ్యమంత్రిగా మూడుసార్లు పనిచేశారు.

బి) ఐఐటీలో చదువుకున్న తొలి ముఖ్యమంత్రి.

సి) 2016లో మనోహర్ రక్షణశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం అమెరికాతో రూ. 58 వేల కోట్లతో 36 రఫేల్ ఫైటర్ జెట్ల కొనుగోలుకు కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, సి మాత్రమే 4) పైవన్నీ

**జవాబులు: 1-4; 2-4; 3-1; 4-3; 5-3; 6-3.**

## అంతర్జాతీయం

**1.** వేల ఏళ్ల కిందట మంచు యుగంలో తిరుగాడి, అంతరించిపోయిన 'మామోత్'ల (ఏనుగుకంటే ఆరింతలు పెద్దదిగా ఉండే జడల ఏనుగు)ను పునః సృష్టించేందుకు ఏ దేశ శాస్త్రవేత్తలు పరిశోధన చేపట్టారు?

1) జపాన్ 2) అమెరికా 3) చైనా 4) జర్మనీ

**2.** పీహెచ్‌డీ స్థాయి ఉద్యోగ వీసాలపై పరిమితిని తొలగించాలని ఇటీవల ఏ దేశ ప్రభుత్వం నిర్ణయించింది?

1) అమెరికా 2) బ్రిటన్ 3) ఫ్రాన్స్ 4) ఆస్ట్రేలియా

**3.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఫిడే ప్రపంచ టీమ్ చెస్ ఛాంపియన్ షిప్‌ను 2019, మార్చి 5 నుంచి 14 వరకు కజకిస్థాన్‌లోని అస్తానాలో నిర్వహించారు.

బి) పురుషుల విభాగంలో రష్యా అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం నెగ్గింది. ఇంగ్లండ్, చైనా వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

సి) మహిళల విభాగంలో చైనా అగ్రస్థానంలో ఉండి స్వర్ణం నెగ్గింది. రష్యా, జార్జియా వరుసగా రెండు, మూడు స్థానాలు పొందాయి.

డి) భారత జట్లు పురుషుల విభాగంలో నాలుగో స్థానం, మహిళల విభాగంలో ఆరో స్థానంలో నిలిచాయి.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**4.** గాలిలోని తేమ నుంచి నీటిని సృష్టించే వినూత్న వ్యవస్థను ఇటీవల అమెరికాలోని ఏ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు?

1) అలబామా 2) అర్కాన్సాస్ 3) టెక్సాస్ 4) స్టాన్‌ఫోర్డ్

**5.** జైష్ ఏ మహ్మద్ అధినేత మసూద్ అజహర్‌పై ఇటీవల ఏ దేశం ఆర్థిక ఆంక్షలు విధించింది?

1) ఫ్రాన్స్ 2) అమెరికా 3) బ్రిటన్ 4) పైవన్నీ

**6.** వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా 'స్కూల్ స్ట్రైక్ ఫర్ క్లైమేట్' పేరిట పోరాటాన్ని ప్రారంభించిన ఏ స్వీడన్ బాలిక ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ అయింది?

1) జులియా మరియా 2) అలీస్ మాజీ 3) ఎబ్బా విల్మా 4) గ్రెటా థన్‌బర్గ్

**7.** 'ఇదాయ్' తుపాను ఇటీవల ఎక్కడ బీభత్సం సృష్టించింది?

1) మొజాంబిక్ 2) జింబాబ్వే 3) మలావీ 4) పైమూడు

**8.** 2019, మార్చి 15న న్యూజిలాండ్‌లో క్రైస్ట్‌చర్చ్‌లోని రెండు మసీదుల్లో జాతి విద్వేష కాల్పులకు పాల్పడి 50 మంది మృతికి కారణమైన ఆస్ట్రేలియా జాతీయుడు?

1) మహబూబ్ ఖోఖర్ 2) బ్రెంటన్ టారంట్

3) ఒజెయిర్ ఖాదిర్ 4) గ్రెగ్ రాబర్ట్‌సన్

**జవాబులు: 1-1; 2-2; 3-4; 4-3; 5-1; 6-4; 7-4; 8-2.**

## రాష్ట్రీయం

**1.** 'ఛాలెంజ్ మెథడ్' కమిటీ సిఫారసుల మేరకు దేశవ్యాప్తంగా 50 కేంద్రీయ విద్యాలయాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదముద్ర వేసింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు ఎన్ని కేంద్రీయ విద్యాలయాలు దక్కాయి?

1) ఒకటి 2) రెండు 3) మూడు 4) నాలుగు

**2.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) జస్టిస్ కార్తీక్‌రెడ్డి 2) జస్టిస్ నాగార్జున వర్మ

3) జస్టిస్ సునీల్ చౌదరి 4) జస్టిస్ మన్మథరావు

**3.** ఏటా జాతీయ స్థాయిలో అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ (ఏఎస్ఆర్‌టీయూ) అందించే పురస్కారాల్లో 2017-18 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఎన్ని పురస్కారాలను గెలుచుకుంది?

1) 2 2) 4 3) 6 4) 8

**4.** 2019 ఆగస్టు వరకు తాగునీటి అవసరాల కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వరుసగా ఎన్ని టీఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తూ కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఇటీవల నిర్ణయం తీసుకుంది?

1) 23; 11.5 టీఎంసీలు
2) 25; 13.5 టీఎంసీలు
3) 27; 15.5 టీఎంసీలు
4) 29; 17.5 టీఎంసీలు

**5.** కౌమార దశలో బాలికల్లో కనిపించే ప్రధాన అనారోగ్య సమస్య రక్తహీనతను తగ్గించేందుకు సజ్జలు, పల్లీలతో కొత్త చాక్లెట్లను ఇటీవల హైదరాబాద్‌లోని ఏ సంస్థ రూపొందించింది?

1) అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్)
2) జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్)
3) నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (ఎన్ఐఎమ్ఎస్)
4) 1, 2 సంయుక్తంగా

**6.** ఇటీవల గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ - 2019లో వరి ధాన్యాన్ని ఎత్తే యంత్రాన్ని ప్రదర్శించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రశంసలు అందుకున్న తెలంగాణ విద్యార్థి ఎవరు?

(రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఈ విద్యార్థి తయారుచేసిన ప్యాడీ ఫిల్లింగ్ మిషన్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఇన్‌స్పైర్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. జాతీయ స్థాయికి 60 ప్రదర్శనలు ఎంపిక కాగా, అందులో చోటు దక్కించుకుంది)

1) మర్రిపల్లి అభిషేక్
2) దేవులపల్లి రాజా
3) కందుల రఘు
4) మందడి శ్రీనివాస్

**జవాబులు: 1-2; 2-3; 3-2; 4-4; 5-4; 6-1.**

## ఇతరాలు

**1.** పదిమంది సభ్యులతో కూడిన ప్రతిష్ఠాత్మక శ్రీబద్రినాథ్ శ్రీకేదార్‌నాథ్ ఆలయ కమిటీలో ఎవరికి మొదటి స్థానాన్ని కల్పిస్తూ ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది?

1) ముఖేష్ అంబానీ
2) అనిల్ అంబానీ
3) అనంత్ అంబానీ
4) ఇషా అంబానీ

**2.** వాతావరణ మార్పులకు ప్రభావితమవుతోన్న ఏ భారతీయ హిమాలయ ప్రాంత (ఐహెచ్ఆర్) రాష్ట్రాల చిత్ర పటాలను ఐఐటీ గువాహటి, ఐఐటీ మండి, ఐఐఎస్సీ బెంగళూరులు కలిసి ఇటీవల రూపొందించాయి?

1) అసోం, మణిపూర్, మేఘాలయ, మిజోరం
2) నాగాలాండ్, త్రిపుర, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం
3) పశ్చిమ్ బంగ, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్
4) పైవన్నీ

**3.** కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) సుభాష్ చంద్రగార్గ్
2) అజయ్ భూషణ్
3) రాజీవ్‌కుమార్
4) గిరీష్‌చంద్ర

**4.** బ్యాంకింగ్ రంగంలోనే తొలిసారిగా సేవింగ్స్ డిపాజిట్లను, స్వల్పకాల రుణాలను రిజర్వు బ్యాంకు ప్రకటించే రెపో రేటు (ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ రేట్)కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుసంధానం చేసింది. ఈ నిర్ణయం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది.

1) 2019, ఏప్రిల్ 1
2) 2019, మే 1
3) 2019, జూన్ 1
4) 2019, జులై 1

5. తొమ్మిదేళ్ల వయసులోనే 'ది బెహెమోత్స్: ఎండ్ ఆఫ్ వార్ బ్రింగర్' అనే 197 పేజీల నవలను రాసి వార్తల్లో నిలిచిన టాంజానియా దేశంలోని భారత బాలుడు ఎవరు?

1) ప్రతీక్ సిన్హా 2) అథర్వ్ షిండే 3) వకుళ్ గోపాల్ 4) శశాంక్ బిన్నీ

6. జమ్మూకశ్మీర్‌లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం ముగ్గురు మాజీ అఖిల భారత సర్వీసు అధికారులతో ఉన్నత స్థాయి కమిటీ వేసింది. ఆ ముగ్గురిలో లేనివారిని గుర్తించండి.

1) నూర్ మహమ్మద్ 2) ఎ.ఎస్. గిల్ 3) అశోక్ లావాసా 4) వినోద్ జుత్షి

7. రోగితో ఏ బంధుత్వం లేకపోయినా ఎముక మజ్జ దానం చేసిన తొలి భారతీయ మహిళగా ఇటీవల తమిళనాడుకు చెందిన ఎవరు వార్తల్లో నిలిచారు?

1) మసిలమణి 2) కవియరసి 3) జాహ్నవి లత 4) సురభి శర్మ

**జవాబులు: 1-3; 2-4; 3-1; 4-2; 5-2; 6-3; 7-1.**

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net